తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
20 మార్చి 2026
పేజీలు : 8



Follow :

## వీణవంక లో పాత్రికేయుల నిరసన

**వీణవంక మార్చ్ 19 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పోలీసులు వీణవంక మండల ఓ పత్రిక విలేకరి పై దురుసుగా ప్రవర్తించడంతో గురువారం వీణవంక మండల కేంద్రంలో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో జమ్మికుంట కరీంనగర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించి శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పాత్రకేయులు మాట్లాడుతూ... పాత్రికేయులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని పాత్రికేయుని పై దురుసుగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పాత్రికేయులు హెచ్చరించారు.



## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్సై కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు

**చిగురుమామిడిమార్చ్ 19(జనంసాక్షి):**
ఉగాది పండుగా పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిగురు మామిడి ఎస్సై పృద్విధర్ గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎస్ఐ కుటుంబ సభ్యులకు వారు ఘన స్వాగతం పలికి కండువా వేసి ఘనంగా సత్కరించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను విశిష్టతను ఆలయ ధర్మకర్త శేషం నరసింహ చార్యులు, అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు ఎస్సైకి వివరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఎలాంటి వివాదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో అన్ని గ్రామాల ప్రజలు ఉండాలని కోరారు.



## ఉగాది పచ్చడి పంపిణీ చేసిన గుంజపడుగు పాలకవర్గం

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్, ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మీ సదానందం, పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ఉదరి కవిత. దొడ్డిపట్ల శంకర్. దేవలక్ష్మి ప్రసాద్. కాసిపేట తిరుపతి. సాదుల సుజాత. సాదుల కళ్యాణి. భోగే రాజేశ్వరి. బండి ఓదెలు. దేవరకొండ పోచం. శనిగరపు సుమలత, గుంజపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎప్పుడు లేని విధంగా నూతన పాలకవర్గం ఉగాది పచ్చడి తెలుగు నూతన సంవత్సర సందర్భంగా గ్రామ ప్రజలకు పాలకవర్గ సభ్యులు ఇలా ఉగాది పచ్చడి ఉగాది  పంచడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం లో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులకు చోటు

**మంథని, ( జనంసాక్షి ) :**
టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గంలో కమాన్ పూర్ మండల నాయకులకు పలువురికి చోటు దక్కింది. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ గా రొంపికుంట మాజీ సర్పంచ్ కటకం రవీందర్, మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు గాండ్ల మోహన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రొంపికుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపు, జూలపల్లి మాజీ ఎంపీటీసీ శవ్వ శంకరయ్య లు నియమితులయ్యారు. కాగా వారికి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పక్షాన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఘనంగా గన్నేరువరం మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు

**గన్నేరువరం, మార్చి 19 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల వ్యాప్తంగా గురువారం శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పురస్కరించుకొని గన్నేరువరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, ఖాసీంపేట శ్రీమానసా దేవి ఆలయం, మైలారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని దేవాలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. గన్నేరువరం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వేద పండితులు మణి శంకర్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు, మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మడుగుల రవీందర్ రెడ్డి, గన్నేరువరం వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, రంగనవేని సతీష్, వేదిరే విజేందర్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బోయిని అంజయ్య, ఉపాధ్యక్షులు మునగంటి లింగయ్య, బొడ్డు బాలయ్య, కార్యదర్శి జాలి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సందవేణి ప్రశాంత్ యాదవ్, అడ్వకేట్ బూర తిరుపతి, కాంతాల రాంభూపాల్ రెడ్డి, కాంతాల అంజిరెడ్డి, ముత్యం అంజయ్య గౌడ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఉగాది వేళ పోచమ్మ బోనాలు

**శంకరపట్నం మార్చి19 (జనంసాక్షి):**
ఉగాది వేళ గ్రామదేవతలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. గ్రామదేవతలైన పోచమ్మ, శ్రీదేవి, భూదేవి, బొడ్రాయి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ, గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పల్లెల్లో నెలకొన్న ఈ భక్తి కోలాహలం కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికింది. మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు దేవాలయాలలో పంచాంగ శ్రవణం పటించారు.

## ఆదివరాహస్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలు

**మంథని, ( జనంసాక్షి ) :** తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వర వరప్రసాద చార్యులు, ఇతర అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య ఉదయం స్వామి వారికి అభిషేకం, అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాంగ శ్రవణాన్ని వినిపించి, భక్తులకు తీర్థప్రసాదాలు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఉగాది పర్వదినాన పెద్దపల్లి జిల్లా నుంచే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా  ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ ఆదివరాహ స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్ల తోపాటు, మంచినీటి సౌకర్యం, ప్రసాద వితరణ, అన్ని ఏర్పాట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది చేపట్టారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ఆర్ జి త్రీ జి ఎం తోపాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆదివరాహ స్వామిని దర్శించుకున్నారు. కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ దంపతులతో పాటు , ఆలయ ఈవో కాంతారెడ్డి, జూలపల్లి మాజీ ఎంపీటీసీ ముత్యాల దామోదర్, మండలంలోని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, పలు పార్టీల నాయకులు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్నారు . కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.



# శ్రీవాణి కళాశాలలో ఉగాది సంబరాలు

**సుల్తానాబాద్,మార్చి 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల లో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, భక్షాలు తయారు చేయడం వంటివి అతిథులను ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు సాంప్రదాయ దుస్తుల్లో రావడం జరిగింది. బీఎస్సీ ఎంపీసీఎస్ రెండవ సంవత్సర విద్యార్థి రాజ్ కుమార్ కథాకళి గెటప్ అదేవిధంగా బీకాం రెండవ సంవత్సర విద్యార్థి రంజిత్ తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ గెటప్ అందరిని ఆకర్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, ఈ తరం విద్యార్థులు మన సాంప్రదాయాలను పాటించాలని తెలుపుతూ, మన పాత తరం వంటకా లను మర్చిపోకూడదని మన ఆరోగ్యానికి ఉపయోగపడే చాలా పోషక విలువలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను కూడా నేర్పుతున్న అందుకు అధ్యాపక బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, ప్రిన్సిపల్ బండారి కమలాకర్ ,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## మంచరామి గ్రామంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం

**సుల్తానాబాద్,మార్చి 19(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగాన్ని వివరిస్తూ, శుభ ముహూర్తాలు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, ప్రజల భవిష్యత్తు ఫలితాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్నారు. అనంతరం ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## పెగడాపల్లిలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**బోధన్, మార్చి 19 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో గురువారం ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర సందర్భంగా శ్రీ చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కమిటీ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ధైర్యానికి, వీరోచిత పోరాటానికి ప్రతీక అయిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామస్తులందరూ సమిష్టిగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. అతి త్వరలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**బోధన్, మార్చి 19 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలో శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది సందర్భంగా శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉగాది వేడుకలు శ్రీ శ్రీధర్ ఆచారి వారిచే పంచాంగ శ్రవణంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొని ఉగాది పచ్చడి రుచులను చూసి అనంతరం అర్చక స్వాములచే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధాంతి శ్రీ శ్రీధర్ ఆచారి మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ మహారాజ్ గారికి ఆలయ కమిటీ వారిచే సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజేశ్వర్ గుప్తా , గంజి వెంకటేశం గుప్తా, ప్రదీప్ గుప్తా కంటాల రమేష్ , పబ్బ మురళి , వాసర గంగాధర్, పార్శి శ్రీధర్ గుప్తా మాశేటి రమేష్వం, చాంగ శ్రవణంలో వర్షాలు సమృద్ధిగా పడతాయి యమునా నది పుష్కరాలు , చంద్ర సూర్య గ్రహణాలు ఎలాంటి ఈ సంవత్సరం లేవు అన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ నియామకం



**పిట్లం మార్చి 19(జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని యాదవ సంఘం సమావేశంలో సభ్యులందరి సమక్షం లో యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యాదవ సంఘం అధ్యక్షుడుగా గొల్ల అంజయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా గొల్ల రాములు యాదవ్, కార్యదర్శిగా గొల్ల శ్రీనివాస్ యాదవ్, ఉప కార్యదర్శిగా గొల్ల నర్సింలు యాదవ్, కోశాధికారిగా గొల్ల కృష్ణ యాదవ్, సంఘం సలహాదారులుగా అంజయ్య, రాములు, నారాయణ, లక్ష్మణ్, సాయిలు, లక్ష్మణ్, తుకారం నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులు మాట్లాడుతూ... సంఘం అభివృద్ధి బలోపేతం కోసం కృషి చేస్తామని యాదవుల హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా పంపిణీ

**ఎల్లారెడ్డిపేట, మార్చి 19, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం సోదర, సోదరీమణులకు అందిస్తున్న రంజాన్ తోఫాను గురువారం జామా మసీదులో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ సాహెబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముస్లీం సోదర సోదరీమణులు గౌరవంగా, ఆనందంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో నాణ్యమైన కానుకలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. అందరికి ఈద్ ఖ తోఫా ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, జామ మసీద్ అధ్యక్షులు ఇర్ఫాన్ హుస్సేన్, అబుజాని, అల్తాఫ్ హుస్సేన్, మహమ్మద్ అశ్వక్, జహుర్, వహిద్, మహమ్మద్ అస్లాం, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, మార్చి 19, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి కార్యాలయంలో గురువారం ఘనంగా ఉగాది వేడుకలు మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు నిర్వహించారు. ఈ పరాభవనామ సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, కార్మిక, కర్షక వర్గమంతా చేతినిండా పనితో ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. రైతాంగం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, మహిళలోకం అనురంగంలో అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. సమాజం శాంతిభద్రతలను పాటించాలని, అన్ని వర్గాల శ్రేయస్సు కోరుకుంటున్నామని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీసం రాజం, రాజునాయక్, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిలుముల నవీన్ కుమార్



**రామడుగు (జనంసాక్షి):** తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిలుముల నవీన్ కుమార్ లను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులలో కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రత్యేక గౌరవ సలహాదారు కనకం వంశీ కిరణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాభవ నామ నూతన సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఈ పండుగ సంతోషంతో ఆనందోత్సావలతో జరుపుకోవాలని కోరారు.



# వంద లక్షల టన్నుల బొగ్గు రవాణా చేస్తాం

## ఉగాది వేడుకల్లో జీఎం బండి వెంకటయ్య




**యైటింక్లయిన్ కాలనీ మార్చి 19 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 డివిజన్‌లో వంద లక్షల టన్నుల బొగ్గు రవాణా చేస్తామని ఏరియా జీఎం బండి వెంకటయ్య తెలిపారు. జీఎం కార్యాలయం ఆవరణలో గురువారం శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది వేడుకల్లో ఆయన పాల్గొని కార్మికులందరు సుఖసంతోషాలతో ఉండాలని పూజలను చేశారు. అనంతరం అర్చకులు జగన్నాథాచార్యులు ఉగాది విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు చూపిన దిశ నిర్దేశం ప్రకారం సమిష్టి కృషితో ఆర్జీ-2 ఏరియాలో ఎన్నడూ లేనంతగా 2025- 26 సంవత్సరానికి మార్చి 15 వరకు 93.29 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ ఘనత ఉద్యోగులది సూపర్వైజర్లది, అధికారులది, యూనియన్ నాయకులది మాత్రమేనని కొనియాడారు. ఇదే ఒరవడితో సమష్టి కృషితో మార్చి 31 వరకు100 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులకు ఉద్యోగులకు యూనియన్ నాయకులకు కాలనీవాసులు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి ఉగాది పచ్చడిని పంచారు. ఈ వేడుకలో ఎస్ఓటుజిఎం మాలోతు రాముడు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, అధికార ప్రతినిధి అరవిందరావు, ఎజిఎం చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, అధికారులు బాలరాజు, ఉజ్వల్ బందోపాధ్యాయ, రామచంద్ర, సుభాష్, తిరుపతి నలివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, వేణు కుమార్, షరీఫ్ మహమ్మద్, ఫిట్ సెక్రటరి చిట్టెంపల్లి మహేందర్, సునీత, హిమ వర్షా, శిరీష కోఆర్డినేటర్ గొర్రె అనుషా, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలి తదితరులు పాల్గొన్నారు.



## రుద్రంగి రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ అధ్యక్షుడిగా నరసారెడ్డి

**రుద్రంగి మార్చి 19 (జనంసాక్షి)**
రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ నూతన కార్యవర్గం ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా కేసిరెడ్డి నర్సారెడ్డి,ప్రధాన కార్యదర్శి బద్దం రవీందర్ రెడ్డి,కోశాధికారి సామ మోహన్ రెడ్డి,కార్యదర్శి గా గంగం మహేష్ రెడ్డి లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం సంఘ నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురీపై కేసు నమోదు చేయకపోతే ఆందోళన

○ బురహాన్ మియా పేట, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ నేతలు



**సుల్తానాబాద్,ఎలిగేడు,మార్చి 19(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం బు ర హాన్ మియా పేట రజక కులమునకు చెందిన, చంద్రగిరి పరుశరాములపై పాత రాజకీయ కక్షలతో పోచమ్మ బోనాల సందర్భంగా, జరిగిన దాడి కేసులో అగ్రకుల రెడ్డి వర్గానికి చెందిన ఏడుగురీ పై కేసు నమోదు చేయకపోతే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ నేతలు హెచ్చరించారు. బుధవారం ఎలిగేడు మండలంలోని బురహాన్ మియా పేటకు చెందిన చంద్రగిరి పరుశరాములు నివాసానికి వెళ్లి పరామర్శించి, దాడికి జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.కు కుమ్మెర ఘటన మరువక ముందే, ఎలిగేడు మండలం బురహాన్ మియాపేట లోరజక కుటుంబంపై మరో దాడి జరగడం దురదృష్టకరమన్నారు. దాడి చేసిన అగ్రకుల రెడ్డి కుటుంబం - ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఎలిగేడు మండలం బురహన్ మియాపేట గ్రామంలో రజక కులానికి చెందిన చంద్రగిరి పరిశరాములు కుటుంబంపై జరిగిన దాడి తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలు నిర్వహించుకొని తమ ఇంట్లో సంబరాలు జరుపుకుంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన వ్యక్తులు గోదెల వెంకటరెడ్డి, గోదెల సాయినాథ్ రెడ్డి, గాదె రాం నరసింహారెడ్డి, గాదె బుచ్చిరెడ్డి, గోదెల సంజీవ రెడ్డి, మారం హరీష్ రెడ్డి, మాడుగుల శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల సంపత్ రెడ్డితో కలిసి ఇంటి మీదికి వెళ్లి కర్రలతో దాడి చేసినట్లు బాధితులు తెలిపారని స్పష్టం చేశారు.
ఈ, ఘటనపై బాధిత కుటుంబం నుండి పూర్తి వివరాలు సేకరించిన అనంతరం దాడికి పాల్పడిన వారిపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి, దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో భారీ ఉద్యమం ప్రారంభిస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు మాతంగి రేవంత్, ధర్మ సమాజ్ పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్, మాదిగ జాగృతి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎదుళ్ల శంకరయ్య మహారాజ్, సీనియర్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కాదాసీ రమేష్, ప్రేమ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉండేదని వారు ఆరోపించారు.

## రైతు భరోసా దరఖాస్తు స్వీకరిస్తున్న ఏఈఓ



**సుల్తానాబాద్,మార్చి 19(జనంసాక్షి) :**
2025 -26 సంవత్సరానికి గాను, యాసంగి పంటకు,ప్రభుత్వం రైతులకు ఫిబ్రవరి నెల నుండి నూతనంగా మంజూరైన పట్టాదారు పుస్తకాల,రైతులకు మంజూరు చేస్తున్న రైతు భరోసా పథకానికి మండల వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో, రైతులు రైతు భరోసా దరఖాస్తులు ఏఈఓ లకు అందజేశారు. మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతుల వద్ద నుండి రైతు భరోసా మంజూరు కోసం దరఖాస్తులను, ఈనెల 28 వరకు ,రైతు వేదికలలో స్వీకరిస్తున్నట్లు, రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ,పైడితల్లి కోరారు.

## గో ఫ్లై ఇంటర్నేషనల్ వారి వద్ద ఎయిర్ హోస్టస్ శిక్షణకు జిల్లా నుండి 12 మంది విద్యార్థులు

**పెద్దపల్లి,మార్చి 19(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా నుండి 20 మంది అమ్మాయిలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గో ఫ్లై ఇంటర్నేషనల్ వారి వద్ద ఎయిర్ హోస్టస్ ట్రైనింగ్ 6 నెలలు కోర్స్ కి పంపివ్వడం జరిగింది. 12 మంది అమ్మాయిలు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా యువజన మరియు క్రీడాధికారి సురేష్ తెలిపారు.ఈ జిల్లాలోని బాలికలకు ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యం తో ట్రైనింగ్ పంపివ్వడం జరిగింది. ఇదేవిధంగా జిల్లాలోని బాలికలను ఈ ట్రైనింగ్ కు సంబందించిన అన్ని ఖర్చులు మేమే చెల్లిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్బంగా ఉద్యోగం పొందిన వారిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గోఫ్లై డైరెక్టర్ విశ్వరూపిణి, వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, ఉద్యోగం పొందిన విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్, మార్చి 19 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల 16న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్, జతిన్, ధనుష్ బంగారు పథకాలు సాధించగా కట విభాగంలో మైత్ర వరుణ్, అనీష్,రిత్విక్,రజత,కాంస్యం పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలి - మూల హరీష్ గౌడ్

**సుల్తానాబాద్,మార్చి 19(జనంసాక్షి) :**
శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని గ్రామానికి చెందిన యూత్ నాయకులు గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూల హరీష్ గౌడ్, పొన్నం తిరుపతి, పడాల మల్లేష్, పొన్నం పరశురాములు, బాలసాని సాయి, పొన్నం సంపత్, తాళ్లపల్లి రాజ్ కుమార్, పొన్నం శేఖర్, బాలసాని అరుణ్, బాలసాని వెంకటేష్, వేగోళం మల్లికార్జున్, బుర్ర రవితేజ, బుర్ర రిషి, మారేడుగొండ సది, పడాల బన్నీ, కొమ్మ నాగరాజు, పొన్నం అక్షయ్,ఆవు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల కడుపు నింపుకోడానికి కార్మికుల కడుపు కొడతరా

❑ సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య సూటి ప్రశ్న..



**గోదావరిఖని, జనంసాక్షి :**
అధికారుల కడుపు నింపుకోవడానికి కార్మికుల కడుపు కొడతారా అంటూ సిపిఐ కార్పొరేటర్ మార్కాపురి సూర్య అన్నారు.స్టాంప్ డ్యూటీ డబ్బులు డిపాజిట్ చేయక పోవడం వల్ల ఈ రోజు కార్పోరేషన్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోందనీ పేర్కొన్నారు. ఈ రోజు వరకు ఇంకా 125 మంది కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని రామగుండం నగరపాలక సంస్థ అధికారులపై సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అధికారుల కడుపు నింపుకోడానికి కార్మికుల కడుపు కొడతరా అని ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు అందకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కార్మికుల జీతభత్యాల కోసం స్టాంప్ డ్యూటీ రూపంలో నిధులను డిపాజిట్‌గా ఉంచుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ రామగుండం నగరపాలక సంస్థ అధికారులు వాటిని పట్టించుకోలేదని వారు ఆరోపించారు. గత ఏడాది 16కోట్ల స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేసినా అధికారుల దురాశ వల్ల ఈ రోజు పండగ పూట కార్మికులు పస్తులు ఉండే పరిస్తితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో సుమారు 550 పైగా కార్మికులకు జీతాలు చెల్లించేందుకు కనీసం ఆరు నెలల నిధులు నిల్వగా ఉంచాలని సూచనలు ఉన్నప్పటికీ, ఇక్కడి అధికారులు ఆ నిధులను అభివృద్ధి పనుల పేరుతో వినియోగించామని ప్రభుత్వానికి నివేదికలు పంపడం అధికారుల దుర్బుద్ధి కి నిదర్శనం అని అన్నారు.ఈ పరిస్థితుల కారణంగా రామగుండం కార్పొరేషన్‌లోని కొన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు నేటికి జీతాలు పడకపోవడం దుర్మార్గ చర్య అన్నారు. జీతాలు సమయానికి అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, బ్యాంకులు మరియు ఇతర ఫైనాన్స్ సంస్థల వద్ద తీసుకున్న రుణాలకు సంబంధించిన చెక్కులు బౌన్స్ అవుతూ కార్మికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న చిన్న అవసరాల కోసం తీసుకున్న రుణాలకు వడ్డీపై వడ్డీ పడుతూ కుటుంబాలపై అదనపు భారంగా మారిందన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పంపిన స్టాంప్ డ్యూటీ నిధులను కార్మికుల కోసం డిపాజిట్‌గా ఉంచాలని తాను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని సూర్య తెలిపారు. కొంతమంది అధికారులు, నాయకులు కలిసి టెండర్ల పేరుతో అవినీతి చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నారని కూడా ఆరోపించారు. ఈ టెండర్లపై త్వరలో విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేస్తానని అన్నారు.రామగుండం కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనీ దృష్టికి తీసుకపోతానని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మేయర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి కార్మికులకు వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మర్కపురి సూర్య డిమాండ్ చేశారు.

# ఎన్టిపిసిలో ఉగాది వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**
పరాభవ సంవత్సరానికి నాంది పలికే పవిత్రమైన ఉగాది పండుగను జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్, రామగుండం అండ్ తెలంగాణ స్టేషన్ల రిక్రియేషన్ క్లబ్ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి టీ ఈ ఎస్ టి పి ఎస్ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, ఆర్ ఎస్ టి పి ఎస్ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) మనీష్ అగర్వాల్, ఏజీఎం (హెచ్ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్ తో పాటు, ఎన్టిపిసి కార్మిక సంఘ్, ఎన్ టి పి సి మజ్దూర్ సంఘ్, నియర్ (ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆఫ్ రామగుండం) ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఉగాది ప్రాముఖ్యతను టౌన్‌షిప్ ఆలయ పురోహితుడు వివరించడంతో కార్యక్రమం ప్రారం భమైంది. ఆయన పంచాంగాన్ని సమ ర్పించి, రాబోయే సంవత్సరం లో ఎన్టిపిసి సమగ్ర అభివృద్ధి మరియు శ్రేయస్సుపై రాశి, నక్షత్రం, గ్రహ సంచారాల ప్రభావాన్ని వివరించారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ముఖ్య అతిథి ఉద్యోగులందరికీ, వారి కుటుంబాలకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. "పనియే దైవం" అనే సూత్రాన్ని నొక్కిచెబుతూ, పండుగ సానుకూల శక్తులు సంస్థాగత విజయం గా పరిణమించేలా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో, చిత్తశుద్ధితో పనిచేయడం కొనసాగించాలని ఆయన కోరారు. విజ్ఞానదాయకమైన పంచాంగ కథనం చెప్పినందుకు పురోహితుడిని ఆయన అభినందించారు. అందరినీ కలుపుకొనిపోయే స్ఫూర్తితో ఈ వేడుకను నిర్వహించిన జ్యోతిక సంక్షేమ సంఘం వారి కృషిని కొనియాడారు. అందరికీ సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సుసంపన్నమైన నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఈ కార్యక్రమం ఉల్లాసభరితంగా ముగిసింది.

# ప్రజల ఆకాంక్షలకు ఉగాది వేదిక కావాలి:హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉగాది పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దంపతులు హాజరై ఉగాది పచ్చడి, బచ్చాలు పంపిణిచేశారు. ఈ సందర్భం గా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గత తొమ్మిది ఏళ్ల క్రితం తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి ప్రతిబింబిం చేలా కేసిఆర్ నాయకత్వంలో ఉగాది వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో రైతులు కర్షకులు విభిన్న వర్గాల ప్రజలు సంతోషాలతో జరుపుకున్నారని అన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక రైతులకు రైతుబంధు కొట్టాడని పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సింగరేణి కార్మిక అన్నలు కష్టపడి ఉత్పత్తి, ఆదాయం సాధిం చిన రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వారి ఎమ్మెల్యేలకు అభివృద్ధి పేరిట దోచిపెడుతుందని ఆరోపిం చారు. రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం రానున్నదని తెలం గాణ సంస్కృతి ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా పాలన నిర్వహించి రైతన్నల కళ్ళలో ఆనందం నింపేలా రైతును రాజు చేసేలా ఉంటుందని కార్మికులు ప్రజలు మహిళలు అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని కెసిఆర్ పాలనకు ఎదురుచూస్తున్న ప్రజలకు ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, బక్కి కిషన్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలాడి శ్రీనివాసరావు, అనుముల కళావతి, పర్స స్వాతి, మేకల రామస్వామి, పొన్నం రాజన్న గౌడ్, రంగు దుర్గాప్రసాద్,అల్లి గణేష్, బోట్ల పోషం, మామిడాల రాము, కడమండ్ల శ్రీహరి, ఆదేపు రాజేశం, రొడ్డ సంపత్, రాజ్ కుమార్, సిగిరి రాము, కొండా సురేష్, బొడ్డుపల్లి రాజు, సార్ల ఉదయ్, యువరాజ్ నేత, పోయిల రవి, సంతోష్, క్షత్రియ కమల్, నరేష్, యుగంధర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# హిందు వాహిని ఉగాది పచ్చడి పంపిణీ

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక హిందు వాహిని శాఖ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో తెలుగు నూతన సంవత్సరం, పరాభవ నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలను గురువారం నిర్వహించారు. వేడుకలకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉగాది వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ రాగం శ్రీధర్, కొండ ప్రేమ, స్వరాజిత్, రిషి, రిషిక్, గోదావరిఖని హిందూ వాహిని కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉగాది ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఉగాది వేడుకలు



**ముస్తాబాద్ మార్చి 19 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ఘనంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సర్పంచ్ మెంగాని శ్రీనివాస్,ఉపసర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ ఉప సర్పంచ్ మెంగాని శ్రీనివాస్ పప్పుల భద్రయ్య సందుపట్ల రాజిరెడ్డి,కారోబార్ మెంగని రాజు, రాజు, లక్కడి నారాయణ రెడ్డి,గూడా భూపతి రెడ్డి, యాదవ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి కార్యక్రమం



**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హాజరైన సభ్యులకు ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోతు సత్యనారాయణ, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల మల్లేశం, యువజన సంఘం అధ్యక్షులు మోర గణేష్, వెంకటేశ్వర్లు, గంగాధర్, శివకుమార్, అనుమల్ల రాజేందర్, సతీష్, రాజ్ కుమార్, రాజేశం, రవి, సిరిపురం శివకుమార్, ఆనందం, నామని శేఖర్, బొమ్మకంటి ధర్మపురి, రఘు, రాజు, రవి, ఉమేష్, రాజ్ గంగాధర్, వంగరి నరేష్, లక్ష్మణ్, మిట్టపల్లి రాజన్న, గంగాధర్ మరియు పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

# పేరపల్లి లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**మంథని, ( జనంసాక్షి ) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో " శ్రీ పరాభవ నామ" సంవత్సరం 'ఉగాది' పర్వదినాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. అలాగే గ్రామదేవతలకు "అభిషేకం" 'ఉగాది పచ్చడి' పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ ఉగాది పర్వదినాన్ని ఉద్దేశించి మాట్లాడుతు.. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని దేవతమూర్తుల ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని కోరుకున్నారు.